రైల్వే స్టేషన్ సమీపంలో రైలు ఢీకొని బిటెక్ విద్యార్థిని మృతి

విశాలాంధ్ర-కావలి : రైలు ఢీకొని బీటెక్ విద్యార్థిని మృతిచెందిన సంఘటన మంగళవారం ఇక్కడ చోటు చేసుకుంది. కొండాపురం మండలం సాయిపేటకు చెందిన హవీలా షారోన్ విద్యార్థిని కావలి విట్స్ కాలేజీలో సెకండ్ ఇయర్ చదువుతోంది. విద్యార్థినిగా గుర్తింపు.. సెల్‌ఫోన్ మాట్లాడుతూ ట్రైన్‌కు తగిలి పడిపోయినట్లు సమాచారం. సంఘటనా స్థలంలో విద్యార్థిని ఐడి కార్డు, ఆధార్ కార్డు, సెల్ ఫోన్ దొరికింది. ఈ మేరకు రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

బుధవారం 19 నవంబరు, 2025 4 పేజీలు

సామాజికన్యాయం, ఆత్మ గౌరవం కోసం పోరాటం : సీపీఐ జిల్లా కార్యదర్శి అరిగెల సాయి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : దేశంలో సామాజిక న్యాయం, సమానత్వ సాధన, ఆత్మ గౌరవం కోసం దేశ వ్యాపిత ఆందోళనలు చేయాలని సీపీఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా సిపిఐ నెల్లూరు జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కార్యదర్శి అరిగెల సాయి మాట్లా దుతూ జోరు వర్షాన్ని సైతం లెక్కచేయ కుండా ఈరోజు అత్యధిక సంఖ్యలో మహి ళలు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నా రన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముఖ్యంగా హరిజన, గిరిజన, వెనుకబడిన తరగతుల, మైనార్టీలపై చేస్తున్న దాడులకు వ్యతిరేకంగా నిరసన చేపట్టామన్నారు. కేంద్రంలో నరేంద్రమోడీ అధికారంలోకి చేపట్టిన గత 11 ఏళ్ల కాలంలో దళిత, గిరిజన, మైనారిటీ వర్గాలపై దాడులు మితిమీరి పోతున్నాయని,దేశంలో మతోన్మాద పాలనసాగుతోంది. అణిచివేత, అంట రాని తనం, కుల,మత వివక్షత, హింస పెట్రేగిపోతున్నాయన్నారు. ఆర్ఎస్ఎస్, సంఘ పరివార్ కనుసన్నలలో భారత రాజ్యాంగ, లౌకిక, ప్రజాస్వామ్య వ్యతిరేక పాలన సాగిస్తున్నారన్నారు. రాజ్యాంగం కల్పించిన మానవ హక్కులు సామాజిక న్యాయం,సమానత్వం, సౌభ్రాతృత్వానికి పాతర వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో- 2023 నివేదిక ప్రకారం, షెడ్యూల్డ్ కులాల (ఎస్సి) వారిపై జరిగిన నేరాలకు 57,789 కేసులుబీ షెడ్యూల్డ్ తెగల (ఎస్) వారిపై జరిగిన నేరాలకు 12,960 కేసులు నమోదవ్వగా, మహి ళలపై 4.48 లక్షల నేరాలు నమోదవ్వడం విచారకరమన్నారు. ఇటీవల సాక్షాత్తు భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్పై సనాతనవాది దాడికి పాల్పడిన ఘటన ఒక మచ్చు తునకమాత్రమేనన్నారు.ప్రశ్నించే వారిపై మతోన్మాదులు దాడులకు, హత్యలకు తెగబడుతున్నారు. గిరిజనుల పొట్ట కొట్టేలా, అడవిబిడ్డల హక్కులను హరించేలా అడవులను, సహజ వనరులను కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టేందుకు పాలకులు కుట్రలు, కుయుక్తులు పన్నుతున్నారు. బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రక్షించుకునేందుకు, ప్రజాస్వామ్యాన్ని పరి రక్షించేందుకు, లౌకిక వ్యవస్థను కాపాడేం దుకు మనమంతా పోరాటాలకు సిద్ధపడా లని పిలుపు

నిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నంది పోగు రమణయ్య, కార్యవర్గ సభ్యులు పి మాల కొండయ్య ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ మున్నా, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్కే మస్తాన్ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పి జిలాని ఖాన్ ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా కన్వీనర్ కె వినోదమ్మ, నెల్లూరు రూరల్ మండలం సిపిఐ సహాయ కార్యదర్శి ఆదినారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్య క్షుడు లీలా మోహన్ మహిళా సంఘం నగర కార్యదర్శి సోఫియా, ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి నెల్లూరుజిల్లా నాయ కులు దూదివిజయకుమార్,తళ్ళుసీనయ్య, కావలి నియోజకవర్గం సిపిఐ సహాయ కార్యదర్శి దుర్గాబాబు, కావలి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు మల్లి అంకయ్య, నెల్లూరు నగర మహిళా సం ఘం నాయకులు సాయిలత, జ్యోతి, ధనమ్మ, సిపిఐనగర నాయకులు ప్రత్యూష, హరయ్యా, విద్యార్థి

2

చైర్ పర్సన్ ఆధ్వర్యంలో 72వ అఖిల భారతసహకార వారోత్సవాలు

విశాలాంధ్ర - నెల్లూరు : బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీ కార్యాలయంలో మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించిన 72వ అఖిలభారత సహకార వారోత్సవాలు,మహిళా సాధికారత,సహకార సంస్థల బలోపేతం అనే అంశంపై ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమంలో పాల్గొన్న బుచ్చిరెడ్డిపాలెం మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఇక్కడ ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మహిళలకు పెద్దపీట వేశారని, మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. ప్రతి మహిళ కూడా పొదుపులో ఉండాలని, పొదుపులో లేని వాళ్లను ఆర్పీల ద్వారా పొదుపులో చేర్చాలని,పొదుపు ద్వారా వచ్చే లోన్స్ అన్ని కూడా సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. పొదుపు మహిళలకు పొదుపు సంఘాల్లో ఏవైనా సమస్యలు ఉంటే, మీరందరూ కలిసి కూర్చొని ఆ సమస్యలను పరిష్కరించు కోవాలని, మీ సమస్యలు పరిష్కారం కాని పక్షంలో మెప్మా సీవో నర్మద దృష్టికి తీసుకురావాలనితెలియజేశారు. బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీలో ఉండే మెప్మా, ఆర్పీలు, అందరికీ అందుబాటులో ఉంటారని, బాగా పని చేస్తారని తెలియజేశారు.అదేవిధంగా మహిళల పట్ల మన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి చాలా సపోర్ట్ గాఉన్నారని, ఏమైనా సమస్యలు ఉంటే ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తే, వాటిని పరిష్కరిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ తో పాటు మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ, డి సి ఓగురవప్ప, తిరుపాల్ రెడ్డి ,సుభాషిని, సి ఓ నర్మద, మహేష్,టీఆర్ఎస్ అధ్యక్షులు, ఆర్పీలు, పాల్గొన్నారు.

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

- 41 మందికి రూ.27.28 లక్షల ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - దగదర్తి : స్థానిక ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి మంగళవారం కావలి పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. సొంత నిధులు వెచ్చించి వివిధ కారణాలతో హాస్పిటల్‌లో చికిత్స పొందిన 41 మంది లబ్ధిదారులకు రూ.27,28,936 విలువైన చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు సిఎం రిలీఫ్ ఫండ్ కింద 1078 అప్లికేషన్లు అందగా, 758 మందికి రూ.6.58 కోట్ల సహాయం అందించిందని వివరించారు. ఇంకా 320 చెక్కులు త్వరలో రానున్నాయని, అత్యవసర ఆపరేషన్ల కోసం 36 గంటల్లో ఎల్ఓసీ ద్వారా నిధులు మంజూరు అవుతున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వం లోని కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల వారికి అండగా నిలుస్తుందని తెలిపారు.

పిచ్చి పిచ్చి గా మాట్లాడితే పరువు నష్టం దావా వేస్తా

ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హెచ్చరిక

విశాలాంధ్ర- కందుకూరు : తాను చేస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారంపై అర్ధరహిత, అవాస్తవ అంశాలతో పిచ్చి ప్రేలాపనలు చేస్తే పరువు నష్టం దావా వేయడానికి వెనుకాడబోనని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు నిప్పులు చెరిగారు. తాను 25. సంవత్సరాల నుండి స్థిరాస్తి వ్యాపారంలో ఉన్నానని, 2017 .లో 27. ఎకరాలు తెలంగాణ కృష్ణారెడ్డిపేటలో కొనుగోలు చేసి, ఎండీపీలో పర్మిషన్స్, హెచ్ఎండిఏ లోలి అప్రూవల్స్ పరిపూర్ణంగా తీసుకొని వ్యాపారం చేయడం జరిగిందన్నారు .వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడడం సబబు కాదని ఆయన ఈ సందర్భంగా అన్నారు. తన లేఔట్లకు అన్ని అనుమతులు ఉన్నాయని, వ్యాపారాన్ని నిబద్ధతో, అంకితభావంతో చేయడం జరుగుతుందన్నారు. తాను 100. ఎకరాల లేఔట్లను హెచ్ఎండిఏ అనుమతులకు లోబడి, ప్రభుత్వ నియమ నిబంధనలతో వ్యాపారం చేస్తున్నట్లు చెప్పారు. దీనిపై లేనిపోని రాద్ధాంతాలు చేస్తే కోర్టు మెట్లక్కవలసి వస్తుందని హెచ్చరించారు. ఎమ్మెల్యేకి ఏదో ఒక విధంగా చెడ్డ పేరు తేవాలని దుగ్ధతో కొంత మంది ఉన్నారని, ఇది సబబు కాదని, కందుకూరు నియోజకవర్గ అభివృద్ధికి ఎవరు, ఎలాంటి సలహాలు ఇచ్చినా తాము తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నామని, నియోజకవర్గ అభివృద్ధి తమ ప్రథమ ప్రాధమ్యమని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు చెప్పారు. మంగళ వారం తన కార్యాలయంలో 25వ విడత సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ ?. 26.73లక్ష లను 39 .మందికి అందించారు. సీఎం చంద్రబాబు నాయుడు, లోకేష్ ,పవన్ కళ్యాణ్ కృషి ఫలితంగా రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి మంచి ఆరోగ్యం సమకూర్చోందన్నారు. అదేవిధంగా ఇటీవల వైజాగ్‌లో జరిగిన పారిశ్రామికవేత్తల సదస్సులో సీఎం. చంద్రబాబు నాయుడు మీద నమ్మకంతో లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టడానికి పలు దేశాల పారిశ్రామికవేత్తలు క్యూ కట్టారని ఆయన

2

నేడు అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభోత్సవానికి మంత్రి ఆనం రాక

విశాలాంధ్ర- ఆత్మకూరు : ఆత్మకూరులో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పర్యటన లో భాగంగా బుధవారం ఉదయం 10.00 గంటలకు ఆంజనేయ స్వామి గుడి వద్ద నుండి మినీ బైపాస్ రోడ్ నిర్మాణ పనుల పరిశీలిస్తారు. ఉదయం 10:15 నిమిషాలకు క్రీడా వికాస కేంద్రం స్పోర్ట్స్ స్టేడియం ప్రాంగణంలో అభివృద్ధి పనులు పరిశీలిస్తారు. ఉదయం 10.45 నిమిషాలకు మున్సిపాలిటీ డ్రింకింగ్ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ పరిశీలన చేస్తారు. తరువాత ఉదయం 11.00 గంటలకు మున్సిపల్ కార్యాలయంలో ప్రజా విజ్ఞాపనల స్వీకరణ సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 3.00 గంటలకు శ్రీధర్ గార్డెన్స్‌లో అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ రెండో విడత నిధులు విడుదల చేసి రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొంటారు.

ఆత్మ గౌరవం కోసం పోరాటం : సీపీఐ జిల్లా కార్యదర్శి అరిగెల సాయి

(మొదటి పేజీ తరువాయి)

సంఘం నెల్లూరు నగర నాయకులు శివం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కామేశ్వరరావు,అధిక సంఖ్యలో మహిళలు, విద్యార్థి యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు. ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓ వినతి పత్రాన్ని అందజేశారు.

పరువు నష్టం దావా వేస్తా

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు .బుధవారం ఎలక్షన్స్ లో ఇచ్చిన హామీ మేరకు రైతన్నలకు అన్నదాత సుఖీభవ డబ్బులు. 2700 ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కడపలో అందజేయనున్నారని, ఇదే కార్యక్రమాన్ని తాను రేపు సిటిఆర్ఐ.లో ప్రారంభించనునట్లు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలియజేశారు. దేవాలయ పూజారులకు మసీదుల్లో పనిచేసే ఇమాములకు ప్రభుత్వం గౌరవ వేతనాలకై ?. 90 కోట్లను రిలీజ్ చేయనున్నట్లు ఆయన చెప్పారు.సంక్రాంతికి డివైడర్, సెంట్రల్ లైటింగ్ పూర్తిచేసి పట్టణ ప్రజలకు కానుక అందించాలనే సదుద్దేశంతో ఉన్నట్లు ఇంటూరి తెలిపారు .కందుకూరు పట్టణ అభివృద్ధిలో ఎక్కడ రాజీ పడేది లేదని ప్రజా సంక్షేమం కోసం నిరంతరాయంగా పనిచేయడం జరుగుతుందని ఎమ్మెల్యే నాగేశ్వరరావు సందర్భంగా తెలియజేశారు.త్వరలో రాష్ట్రవ్యాప్తంగా టిడిపి. కార్యాలయాలకు సొంత భవనాల నిర్మాణం సాకారం కానున్నట్లు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో పట్టణ ,మండల తెదేపా అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు,బి. కృష్ణారెడ్డి ,పిడికిటి వెంకటేశ్వర్లు, సిహెచ్. కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

మెప్మా అర్బన్ మార్కెట్ ను ప్రోత్సహిద్దాం- చైర్ పర్సన్

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం : బుచ్చిరెడ్డి పాళెం మున్సిపల్ ఆఫీస్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసినటువంటి పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో అర్బన్ మార్కెట్ ను మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజా మురళి సందర్శించారు. అనంతరం స్వయం సహాయక సంఘాల సభ్యులు ఏర్పాటు చేసిన స్టాల్స్ లో చీరలు, పంజాబీ డ్రెస్సులు, పచ్చళ్లు, తినుబండారాలు, జ్యూట్ బ్యాగులు, ఫ్లవర్ వాజ్లు,, పేపర్ ప్లేట్లు, ఆర్గానిక్ ప్రొడక్ట్స్ తదితర స్టాల్స్ ను తిలకించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి మాట్లాడుతూ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ద్వారా స్వయం సంఘాల మహిళలు ఉపాధి కోసం బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలతో వారు స్వయంగా తయారుచేసిన వివిధ రకాల ఉత్పత్తులతో మెప్మా మార్కెట్ ను ఏర్పాటు చేశారని, ఈ ఉత్పత్తులను ప్రజలకు తక్కువ ధరలకే విక్రయిస్తూ కొద్దిపాటి లాభాలు పొంది స్వయం ఉపాధి దిశగా సాగుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ తో పాటు వైస్ చైర్మన్లు ఎరుటపల్లి వెంకట శివకుమార్ రెడ్డి, పటాన్ నస్రిన్, పొదుపు సీఓ నర్మద, పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

ప్రాణాలను కాపాడడం కంటే పవిత్ర కార్యం మరొకటి లేదు

జూనియర్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు రక్తగ్రూపు నిర్ధారణ పరీక్షలు

విశాలాంధ్ర-కావలి : సాటి మనిషి ప్రాణాలను కాపాడడం కంటే పవిత్రమైన కార్యం మరొకటి లేదని శ్రీనివాస జూనియర్ కళాశాల కరెస్పాండంట్ కె కోటేశ్వరరావు పేర్కొన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కావలి శాఖ జూనియర్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో శ్రీనివాస జూనియర్ కళాశాల నందు 400 మంది విద్యార్థులకు బ్లడ్ గ్రూపు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ కె. కోటేశ్వరరావు మాట్లాడుతూ ఎక్కడ ప్రాణాపాయం ఉంటుందో అక్కడ రెడ్ క్రాస్ ప్రాణాలను కాపాడేందుకు ముందుంటుందని అన్నారు. కేవలం రక్తసహాయమే కాకుండా ప్రాథమిక చికిత్స, విపత్తు నిర్వహణలో శిక్షణ ఇస్తుందని పేర్కొన్నారు.కళాశాల కోఆర్డినేటర్ కిరణ్ కుమార్, కావలి రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు మరియు జూనియర్ రెడ్ క్రాస్ అడ్వైసర్ బెజవాడ ప్రసన్నకుమార్, జూనియర్ రెడ్ క్రాస్ కళాశాలల కన్వీనర్ పి సాయి కుమార్, జూనియర్ రెడ్ క్రాస్ పాఠశాలల కన్వీనర్ జి హరినాథ్, రెడ్ క్రాస్ రక్తకేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

స్థల ఆక్రమణలపై మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోరా

మా యూనియన్ సభ్యునికి న్యాయం జరగకపోతే ధర్నాకు సిద్ధం

స్కందపురి లారీ అసోసియేషన్ హెచ్చరిక

విశాలాంధ్ర-కందుకూరు : పట్టణంలోని కాళిదాసు వారి వీధిలో ఉన్న స్కందపురి లారీ అసోసియేషన్ యూనియన్ సభ్యులు చల్లా మురళీకృష్ణ స్థలంను ఒక నాయకుడు తన అంగ బలం, ఆర్థిక బలంతో మున్సిపల్ అధికారులను చేతిలో పెట్టుకొని ఆక్రమించి ఇబ్బందులకు గురి చేయటం న్యాయం కాదని స్కందపురి లారీ అసోసియేషన్ కార్యదర్శి మందలపు గోపి అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఒక నాయకుడు తన ఇంటి నుండి వెలువడే మురికి నీరును చల్లా మురళీకృష్ణ స్థలం వైపు మళ్లించి అక్కడి ప్రజలకు ఇబ్బందులకు గురిచేస్తున్నారని అధికారులకు తెలిసినా చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ఆయన అధికారులపై మండిపడ్డారు. యూనియన్ సభ్యులుగా ఉన్న చల్లా మురళీకృష్ణ గత కొన్ని రోజులుగా లారీ నడపకుండా ఇంటి వద్దనే ఉన్నారని విషయం తెలుసుకుందామని అతని వద్దకు రావడం జరిగిందని దాంతో అసలు విషయం బయటపడిందని ఆయన అన్నారు. మా యూనియన్ సభ్యుని కి న్యాయం జరగకపోతే

ధర్నా కైనా దిగి న్యాయం కోసం పోరాడు తామని హెచ్చరించారు. అర్జీలను ఇచ్చిన పరిష్కరించడంలో మున్సిపల్ అధికారులు వెనుకంజువేస్తూ ఇబ్బం దులు పెడుతున్న నాయకులకు వెన్ను దండలుగా ఉన్నారని, వారిపై జిల్లా అధికారులతో పాటు రాష్ట్ర అధి .కారుల దృష్టికి, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందని వారు తెలిపారు. మాకు సమస్యలు వస్తే మాది అందరిదీ ఒకటే కులం అని, పార్టీలకతీతంగా మా సభ్యులకు అండగా మా యూనియన్ నిలబడుతుందని ఆయన తెలిపారు. జరుగుతున్న విషయం కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కోరుతామని ఆయన తెలిపారు. చల్లా మురళీకృష్ణను ఇబ్బంది పడుతున్న ఆ నాయకుడికి అతనికి అండగా ఉన్న మున్సిపల్ అధికారులపై చర్యలు తీసుకునేలా ఉన్నతాధికారులను కోరడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కందపురి లారీ యూనియన్ ప్రెసిడెంట్ కంచర్ల మాధవ, యూనియన్ నాయకులు ఎం.బాబురావు, మస్తాన్, చవిడిబోయిన శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, వెంకట్రావు, శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

శకునాలపల్లి పాఠశాల తనిఖీ

విశాలాంధ్ర-ఉదయగిరి : మండల పరిధిలోని శికునాలపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో స్థానిక మండల విద్యాధికారి తోట శ్రీనివాసులు మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థుల వఅభ్యసన, పఠన సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థుల హోలిస్టిక్ కార్డ్స్ అసెస్మెంట్ బుక్లెట్స్‌ను పరిశీలించారు హోలిస్టిక్ కార్డ్స్,అసెస్మెంట్ బుక్ లెట్స్ ఎప్పటికప్పుడు అప్డేటెడ్ గా ఉండాలని ఉపాధ్యాయులకు సూచించారు.పరీక్షల అనంతరం అస్సెస్మెంట్ బుక్ లెట్స్‌ను కరెక్షన్ చేసి ఎప్పటికప్పుడు హోలిస్టిక్ కార్డ్స్ నందు నమోదు చేయాలన్నారు. పాఠశాల డొక్కా సీతమ్మ మధ్యాహ్నబడి భోజనమును పరిశీలిస్తూ ప్రతిరోజు మెనూ ప్రకారం విద్యార్థులకు అందజేయాలన్నారు తమ సొంత బిడ్డలుగా భావించి ప్రతిరోజు రుచిశుచి కరంగా భోజనం తయారు చేయాలని నిర్వాహకులకు సూచించారు. మధ్యాహ్న భోజనము పరిశీలించగా రుచి సుచి కరముగా ఉండడంతో నిర్వాహకురాలు ఎన్ మమత అభినందించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె పెంచల నరసింహులు పాల్గొన్నారు.

నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం ప్రారంభోత్సవం

విశాలాంధ్ర-కావలి : కావలిలోని వి.యస్.యు. కళాశాలలోని జూవాలజీ డిపార్ట్మెంట్‌లో డా. సుశీల, అసిస్టెంట్ ప్రొఫెసర్, పీఎం ఉష యాక్టివిటీ కో ఆర్డినేటర్ ఆధ్వర్యంలో రొయ్యల పెంపకం, వ్యవసాయం మరియు ఆరోగ్య నిర్వహణలో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిధిగా ప్రో. విజయ భాస్కర రావు, వైస్ - చైర్మన్ మరియు డా.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఇంచార్జి వైస్ ఛాన్సలర్, విజయవాడ బీ అతిథిగా డా. అమర్నేని రవి కుమార్ , ఆల్ఫా బయోలాజికల్స్, నెల్లూరు మరియు డా. కె. సునీత, రిజిస్ట్రార్, వి.యస్.యు. నెల్లూరుబీ ముఖ్య అతిథిగా ప్రో. అల్లం శ్రీనివాస్ రావు , వైస్ ఛాన్సలర్, వి.యస్.యు. నెల్లూరు విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి డా. వి. శైలజ, ప్రిన్సిపాల్ ఇన్చార్జ్ , అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమం లో వివిధ కళాశాల విద్యార్థులు, బోధనా, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

మైనారిటీల హక్కుల కాపాడుకోవడం కోసమే ఆవాజ్ : జిల్లా కార్యదర్శి షేక్ రషీద్

విశాలాంధ్ర -మర్రిపాడు : మైనార్టీల హక్కులను కాపాడుకోవడం కోసమే ఆవాజ్ అని ఆవాజ్ జిల్లా షేక్ రషీద్ అన్నారు. మర్రిపాడు మండల కేంద్రంలో మంగళవారం యుటిఎఫ్ భవనంలో 13 మంది సభ్యులు చేత ఆవాజ్ నూతన మండల కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా ఆవాజ్ కమిటీ ప్రధాన కార్యదర్శి షేక్ రషీద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనారిటీ హక్కులను కాపాడేందుకు ఆవాజ్ (మైనారిటీ డెవలప్మెంట్ ఫోరం) ఎల్లప్పుడూ పని చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. మండల ఆవాజ్ కమిటీ నూతన అధ్యక్షుడు సయ్యద్ మస్తాన్, కార్యదర్శి షేక్ కాలేషా, కోశాధికారి సయ్యద్ ముస్తఫా లతో పాటు మరో 10 ని కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా కమిటీ సభ్యులు ఇమామ్ ఖాసిం, రహమతుల్లా, గౌస్ బాషా తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు రూ. 12 వేలు సాయం

విశాలాంధ్ర-కావలి : కావలి నియోజకవర్గంలోని ముసునూరు గ్రామం, సాయిబాబా గిరిజన కాలనీకి చెందిన ఉప్పుటూరు రాజు (45) కూలి పనులకు, ఆయన భార్య నాగమణి ఇళ్లలో పాచి పనులకు వెళ్లేవారు. ఈ దంపతులకు ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడు సంతానం. రాజు తల్లి అంగవైకల్యంతో బాధపడుతూ మంచానికే పరిమితమయ్యారు.నెల్లూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఈనెల 17న మృతి చెందాడు. ఈ క్రమంలో చుట్టుపక్కల వారు వారి పరిస్థితిని గమనించి ఈ విష యాన్ని సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర దృష్టికి తీసుకురాగా.. ఆయన వెంటనే సంస్థ సభ్యులకు వివరించారు. దీంతో రాజు కుటుంబానికి సంస్థ సభ్యులు ఎం అజిత్ బాబు, ఒట్టూరు శ్రీనివాసులు, శాంతి వర్ధన్, ఎన్ ప్రమీలారాణి, సుధాకర్, విశాలాక్షి, నేలపాటి వెంకటరమేష్, లిఖిత, స్వర్ణ తిరుపతి స్వామి, స్వర్ణ ధన్యశ్రీ, స్వర్ణ రిషిత్ , నోటి ప్రసాద్ రెడ్డి సహా ఇద్దరు గుప్త దాతలు ఆర్థిక సాయం అందించారు. దీంతో మంగళవారం సంస్థ అధ్యక్షుడు సురేంద్ర, సభ్యులు నోటి ప్రసాద్ రెడ్డి స్వయంగా వారి ఇంటికి వెళ్లి రూ. 12,000 అందజేసి, కుటుంబానికి అండగా నిలిచారు. కష్టకాలంలో పేద కుటుంబానికి గొప్ప సాయం చేసిన సంయుక్త సేవా సంస్థ సభ్యులను కావలి నియోజకవర్గ పీ4 కోఆర్డినేటర్ గుండెమడుగుల సత్యానందం అభినందించారు.

జనగణనలో కులగణన చేపట్టాలి..సిపిఐ సురేష్ బాబు

విశాలాంధ్ర-కందుకూరు : దేశంలో సామాజిక న్యాయం, సమానత్వ సాధన, ఆత్మ గౌరవం కోసం దేశ వ్యాపిత ఆందోళనలు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జాతీయ సమితి పిలుపునిచ్చింది అని అందులో భాగంగా పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టడం జరిగిందని సిపిఐ కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు తెలిపారు. అనంతరం ఏవోకు వినితి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్రమోడీ అధికారంలోకి చేపట్టిన తదుపరి గత 11 ఏళ్ల కాలంలో దళిత, గిరిజన, మైనారిటీ వర్గాలపై దాడులు మితిమీరిపోతున్నాయని, దేశంలో మతోన్మాద పాలన సాగుతోందన్నారు. అణిచివేత, అంటరానితనం, కుల, మత వివక్షత, హింస పేట్రేగిపోతున్నాయన్నారు. ఆర్ఎస్ఎస్, సంఘ పరివార్ కనుసన్నలలో భారత రాజ్యాంగ, లౌకిక, ప్రజాస్వామ్య వ్యతిరేక పాలన సాగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వై ఆనందమోహన్,ఉప్పుటూరి మాధవరావు, చేవూరి దుర్గాప్రసాద్, కల్వకురి హరిబాబు, బొల్లోజుల బాల బ్రహ్మచారి, కోటేశ్వరరావు, సుభాను తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బి.సి. బాలికల వసతి గృహానికి టీవీ బహుకరణ

విశాలాంధ్ర-కావలి : విద్యార్థులు కావలి ఎంఎల్ఏని టివి కావాలని కోరగా ఆయన స్పందించి శాంసుంగ్ టి.వి (42 ఇంచెస్) ప్రభుత్వ బి.సి. బాలికల వసతి గృహానికి నెం.2 కావలికి పంపించారు. ఈ కార్యక్రమంలో వి.అరుణమ్మ, గంగినేని.వేంకటేశ్వర నాయుడు టిడిపి. నాయకులు, బి.నాగేశ్వరి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్, బి.శ్రీకాంత్ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్, బి.కె.చలపతి రావు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పాల్గొన్నారు.

నేడు అన్నదాత సుఖీభవ రెండో విడత నిధులు జమ: ఏవో

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: అన్నదాత సుఖీభవ రెండో విడత నిధులు నేడు 19 వ తేదీ న విడుదల కానున్నాయని మండలవ్యవసాయశాఖ అధికారి కే.వి. శేషారెడ్డి మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గంలో స్థానిక కృషి విజ్ఞాన కేంద్రంలో కందుకూరు శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరావు చేతుల మీదగా అన్నదాత సుఖీభవ రెండో విడత కార్యక్రమాన్ని ప్రారంభించనున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ నిధులు రూ.2వేలు, రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ నిధులు రూ.5వేలు మొత్తం రూ.7వేల చొప్పున రైతులు ఖాతాల్లో జమ కానున్నాయని అన్నారు .కావున నియోజకవర్గంలో లోని రైతులందరూ ఈ కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

కుష్టి వ్యాధిపై సర్వే

విశాలాంధ్ర-కలువాయి : మండల కేంద్రమైన కలువాయి సచివాలయం-2 పరిధిలో మంగళవారం లెప్రసీ వ్యాధి నివారణపై ఏఎన్ఎం చంద్రసుధ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 17వ తేదీ నుండి 30 తేదీ వరకు ప్రతి ఇంటికి సందర్శించి ప్రతి ఇంటిలోని వ్యక్తులు ఒంటిపై ఉన్న మచ్చలను పరిశీలిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ సర్వేలో ఆశ ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-ముత్తుకూరు: స్కూటీని వెనుక నుండి టిప్పర్ ఢీకొన్న సంఘటనలో వెనుక భాగానికి కూర్చున్న రాయని కుమార్ తిప్పర కింద పడి మృతి చెందిన సంఘటన మండలంలోని పాటూరు వారి కండ్రిగ సమీపంలో నెల్లూరు ముత్తుకూరు రోడ్డుపై జరిగింది. ముత్తుకూరు పోలీసుల కథనం మేరకు నెల్లూరు రంగనాయకుల పేటకు చెందిన రాయని కుమార్, నెల్లూరు బివి నగర్ కు చెందిన అజంతుల్లా చిలుకూరు మండలంలోని గుమ్మల దిబ్బ లో జరిగిన మస్తాన్ వివాహానికి ఫోటో, వీడియోలు తీయడానికి ఈనెల 17వ తేదీ సాయంత్రం వచ్చారు. వివాహం అనంతరం రాత్రి 10 గంటల పైన భోజనం చేసుకుని నెల్లూరుకు తిరుగు ప్రయాణం అయ్యారు. స్కూటీలో అజంతుల్లా డ్రైవింగ్ చేస్తుండగా కుమార్ వెనుక కూర్చుని ఉన్నాడు. వాటర్ వారి గంటకు సమీపంలో స్కూటీ వెనుకనే అండి టిప్పర్ ఢీకొనడంతో కుమార్ కింద పడిపోయారు వెంటనే టిప్పర్ కుమార్ నీదిగా వెళ్లడంతో అక్కడికక్కడే అతను పోలీసులు తెలిపా రు. అలాగే తీవ్ర గాయాలైన అజంతులను నెల్లూరు హాస్పిటల్ తరలించి చేసినట్టు పోలీసులు దగ్గర కేసు నమోదు చేసి దర్యాప్ చేస్తున్నట్టు శుభదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నెల్లూరు హాస్పిటల్ తరలించినట్టు ఎస్సై ప్రసాద్ రెడ్డి తెలిపారు.

విద్యార్థులకు ఆటల పోటీలు

విశాలాంధ్ర-కలువాయి : 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం బివిఎన్ఆర్ జడ్పీ హైస్కూల్ నందు గ్రంథాలయ ఇన్చార్జ్, పి సుధాకర్, ఇన్చార్జి హెచ్ యం చల్లా మల్లికార్జున రెడ్డి విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు ఈనెల 20వ తేదీన బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని లైబ్రేరియన్ తెలిపారు.

క్లీన్ -గ్రీన్ గురించి ఒక రోజు శిక్షణ

విశాలాంధ్ర - నెల్లూరు: వరికుంటపాడు మండల అభివృద్ధి అధికారి కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ నందు ఒక రోజు శిక్షణా కార్యక్రమంలో స్థానిక గ్రామ పంచాయతీ సర్పంచ్ కొండెపోగు దిలీప్ పాల్గొని థీమ్- 5 స్థానిక సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు క్లీన్ & గ్రీన్ గురించి తన అనుభవాలను, సాధించలేని పనులు, భవిష్యత్ లో గ్రామ పంచాయతీ నందు అమలు చేయవలసిన కార్యక్రమాల గురించి మాట్లాడారు. మరి ముఖ్యంగా గ్రామ పంచాయతీలోని ప్రజలకు , నాయకులకు కూడా అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ, డిప్యూటీ ఎంపిడిఓ,పంచాయతీ డెవలప్మెంట్ అధికారులు , మాస్టర్ ట్రైనర్ ప్రభుదాస్ గారు,వేంపాడు సర్పంచ్ పాల్గొన్నారు .

సిపిఐ ఆధ్వర్యంలో

జనగణలో కులగణన కోసం ఆర్డిఓ కార్యాలయం ఎదుట ధర్నా

విశాలాంధ్ర-ఆత్మకూరు : జనగణనలో కులగణన చేపట్టాల సిపిఐ సామాజిక న్యాయం ఆత్మగౌరవం దళిత, గిరిజన మైనార్టీలపై దాడులను ఖండిస్తూ జనగణనలో కులగణన చేపట్టాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ దేశవ్యాప్త నిరసనలో భాగంగా స్థానిక ఆర్డిఓ కార్యాలయం ఎదుట సిపిఐ ఆత్మకూరు నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి ఆర్డిఓ ఆఫీస్ లో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యామాల మధు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ అధికారం చేపట్టిన తదుపరి 11 ఏళ్ల కాలంలో దళిత గిరిజన,మైనార్టీ వర్గాలపై దాడులు మితి మీరిపోతున్నాయి దేశంలో మతోన్మాద పాలన కొనసాగుతుంది. అణిచివేత అంటరానితనం కుల, మత వివక్షత హింస పెరిగిపోతున్నాయి. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో 2023 నివేదిక ప్రకారం షెడ్యూల్ కులాల ఎస్సీ వారిపై జరిగిన నేరాలకు 57, 789 కేసులు బి షెడ్యూల్ తెగల పై జరిగిన నేరాలకు 12,960 కేసులు నమోదవుగా మహిళలపై 4.48 లక్షల కేసులు నేరాలు నమోదవడం విచారకరం. ఈ ఘోరాలు ప్రతి ఏటా పెరగడం ఆందోళనకరం ఇటీవల భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్ గవాయ్ మీద సనాతన వాది దాడికి పాల్పడిన ఘటన ఒక మచ్చుతునక మాత్రమే నరేంద్ర మోడీ పాలనలో ఎస్సీ,ఎస్టీ మైనార్టీలకు రక్షణ ప్రశ్నార్థకమైంది. అణగారిన వర్గాల హక్కులు హరించబడుతున్నాయి. మన రాష్ట్రంలో దాదాపు 143 వెనుకబడిన కులాలు ఉన్నాయి.గత స్థానిక సంస్థలలో బీసీలు కేటాయించిన స్థానాలు తగ్గించడం వలన వేల సంఖ్యలో స్థానిక సంస్థలకు చెందిన పదవులను బీసీలు కోల్పోయారు.తెలంగాణలో ప్రభుత్వ జనాభా లెక్కల సందర్భంగా కుల,గణన చేపట్టి అందుకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ,బీసీ వర్గాలకు స్థానిక సంస్థలలో సీట్లు కేటాయిస్తూ అసెంబ్లీలో రెండు బిల్లు ఆమోదించాయి. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ లో కూడా జనగణనలో కులగణ ను చేపట్టి కులాల ప్రాతిపదికన బీసీలకు స్థానిక సంస్థలలో సీట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాం. ఇంకనైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా ప్రభుత్వాలుగా ప్రజల సంక్షేమం మేరకు పాలన కొనసాగించాలని కోరుతున్నాము.ఈ కార్యక్రమంలో సిపిఐ టౌన్ కార్యదర్శి జంగం నాగరాజు, నాగేంద్ర,వాసు, హరి రమణయ్య మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - దగదర్తి : స్థానిక ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి మంగళ వారం పలువురు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులను పరామర్శించారు.. మండలంలోని కామినేనివారి పాలెం టిడిపి నాయకుడు వంకదారి రత్నం తమ్ముడు వంకదారి వేణు ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వారి నివాసానికి చేరుకొని ఆయన చిత్రపటానికి నివాళలు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అలాగే మనుబోలుపాడుకు చెందిన టిడిపి నాయకుడు దగుమాటి నాగరాజు రెడ్డి తల్లి దగుమాటి హాజరత్తమ్మ ఇటీవల అనారోగ్య కారణంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వారి నివాసానికి చేరుకొని ఆమె చిత్రపటానికి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పమిడి రవికుమార్ చౌదరి, జలదంకి శ్రీహరి నాయుడు, కండ్లగుంట మధుబాబు నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

దేగపూడి - దుగ్గుంట రాజుపాలెం వద్ద

కూలిన కల్వర్టు - స్తంభించినన రాకపోకలు

విశాలాంధ్ర - పొదలకూరు: సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షాలతో పొదలకూరు మండలం లోని దేగపూడి-రాజుపాళెం వద్ద రహదారిపై ఉన్న కల్వర్టు కూలిపోయింది. దీని కారణంగా రహదారి పూర్తిగా చెదిరిపోగా, వాహన రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ఇటీవల పేపర్లో కథనాలు వచ్చిన ఆ సమస్యను ఆర్ అండ్ బి అధికారులు పరిష్కరించలేదు. ఈ రహదారిలో నిత్యం వందల సంఖ్యలో వాహనాలలో ప్రయాణం సాగిస్తుంటారు. దీనితో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి, వెంటనే మరమ్మతులు చేపట్టాలని స్థానికులు, ప్రయాణికులు కోరుతున్నారు.

శామీర్ పాలెంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: వలేటివారిపాలెం మండలంలోని శ్యామీరపాలెం లో ఏవో కే వి శేషా రెడ్డి ఆధ్వర్యంలో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మండలవ్యవసాయశాఖ అధికారి కే. వి.శేషారెడ్డి మాట్లాడుతూ పంటలు దెబ్బతినకుండా సస్యరక్షణ చర్యలతో కాపాడు కోవాలని సూచించారు. స్థానిక రైతు కందిపంటను పరిశీలిం చారు. వ్యవసాయాధికారుల సూచనల మేరకే మందులను వాడాలని సూచిం చారు. అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ రెండో విడత నిధులు నేడు 19వ తేదీన విడుదల కానున్నాయని అన్నారు.ఏదైనా సాంకేతిక సమస్య వల్ల నిధులు జమ కాకుంటే సంబంధిత రైతుసేవ కేంద్ర సిబ్బంది ని సంప్రదించి కారణాలు తెలుసుకోవాలన్నారు.

క్లీన్ అండ్ గ్రీన్ శిక్షణ కార్యక్రమం

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు ఎండిఓ కార్యాలయంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో మండల అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలని లక్ష్యం అన్నారు. పంచాయతీ కార్యదర్శులు ఆ దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే మనం కూడా సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అంతకుముందు మహాత్మా గాంధీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి ఎంపీపీ వజ్రమ్మ, ఎండిఓ జలజాక్షి మాల ఏసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నేడు మండలానికి ఎమ్మెల్యే కురుగొండ్ల రాక

విశాలాంధ్ర-కలువాయి : కలువాయి మండలంలోని తోపు గుంట గ్రామంలో గల ఉమామహేశ్వరి కళ్యాణ మండపం నందు బుధవారం మధ్యాహ్నం రెండు గంటలకు అన్నదాత సుఖీభవ పథకం సంబంధించి రెండో విడత నిధులు అర్హులైన రైతుల ఖాతాల్లోకి జమ చేస్తున్న సందర్భంగా వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ హాజరై అర్హులైన రైతులకు చెక్కులు పంపిణీ కార్యక్రమం చేస్తున్నట్లు మండల కన్వీనర్ చల్లా రఘురామిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

రత్నమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - దగదర్తి : మండలంలోని ఐతంపాడు కొత్తూరుకు చెందిన అలవల రత్నమ్మ అనారోగ్య కారణాలతో ఇటీవల మృతి చెందింది.. విషయం తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి మంగళవారం వారి నివాసానికి చేరుకొని ఆమె చిత్రపటానికి నివాళులు అర్పించారు.. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు.. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు జలదంకి శ్రీహరి నాయుడు, పాపన మల్లికార్జున రెడ్డి, తాళ్లూరు సుధాకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు..

అయ్యా ఎమ్మెల్యే సార్ మా గోడు వినవా ?

విశాలాంధ్ర -కొండాపురం : మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ సెంటర్లో మంచినీటి మోటర్ చెడిపోయి సుమారు మూడు నెలలు అయినా పంచాయతీ సెక్రెటరీ ,సర్పంచి కి ఎన్ని సార్లు చెప్పినా ఫలితం లేదు అలాగే మండల స్థాయి అధికారులు ఎంపీడీవోను తాసిల్దారును కలిసి తమకు మంచినీరు సౌకర్యం కల్పించాలని అడిగిన వారు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ విషయంపై నిన్న మండల కేంద్రానికి వచ్చి మా సమస్య పరిష్కారం అవుతుందని మాకు మంచి నీళ్లు సౌకర్యం కల్పిస్తారని అనుకున్నాం కానీ మా ఆశలు నీరుగారిపోయాయి అర్జీలు ఇద్దామని అక్కడికి వచ్చినా విచ్చేందుకు వీలు లేక వెళ్ళిపోయాం చేసే గత్యంతరం లేక పత్రిక రూపంగా తెలియజేస్తున్నాం ఎమ్మెల్యే సార్ మా సమస్యను సత్వరగా పరిష్కరిస్తారని కోరుకుంటున్నామన్నారు.

పెంచలకోన క్షేత్రంలో స్వామికి స్వాతి నక్షత్ర వేడుకలు

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన క్షేత్రం నందు శ్రీవార్ల జన్మ నక్షత్రం (స్వాతి నక్షత్రం) సందర్భంగా ఉదయం గం.4 లకు శ్రీ స్వామి వారికి అభిషేకం, చందనాలంకారము గం.9 లకు శాంతి హెూమం మ.12 గంలకు శ్రీ వార్లకు కళ్యాణోత్సవం,సాయంత్రం గం.5.30. లకు బంగారు గరుడ వాహన సేవ ప్రధానార్చకులు, వేద పండితుల మంత్రోచ్చరణలతో మంగళ వాయిద్య నడుమ అత్యంత వైభవంగా నిర్వహించడమైనది భక్తులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా క్యూలైన్ల ఏర్పాట్లు, మంచి నీరు సరఫరా,అన్నదానం మొదల గు కార్యక్రమాలు ఉప కమిషనర్, కార్యనిర్వహణాధికారి పోరెడ్డి శ్రీనివాసులరెడ్డి పర్యవేక్షనలో నిర్వహించారు.

లెప్రసీ సర్వేకి సహకరించండి :నరసింహారావు

విశాలాంధ్ర - పొదలకూరు: లెప్రసీ కేసులు గుర్తించే కార్యక్రమ పర్యవేక్షణ లో భాగంగా మరుపూరు ఎస్టీ కాలనీని మంగళవారం మహమ్మదాపురం వైద్యాధికారి నరసింహారావు పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల 17 నుండి 30 వ తేదీ వరకు లెప్రసీ వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమం జరుగుతుందన్నారు. శరీరం మీద పాలిపోయిన, రాగి రంగు, ఉబ్బెత్తు స్పర్శ లేని మచ్చలు ఉన్న ఎడల ఎవ్వరు కూడా దాచి పెట్టుకోకుండా తమ ఆరోగ్య సిబ్బందికి తెలపాలన్నారు. ప్రతి ఇంటికి తమ సిబ్బంది సర్వేకు వచ్చినప్పుడు గృహస్తులు అందరూ శరీరం పైన పొడలు మచ్చలు ఉన్న ఎడల పరీక్షించుకోవాలని సూచించారు. సర్వే జరిగిన గృహాలను దర్శించి వారిని తమ ఆరోగ్య సిబ్బంది కార్యక్రమ ఉద్దేశాన్ని తెలుపుతూ వారికి చర్మ పరీక్షలు జరిగినవా లేదా అని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి రవికుమార్,ఏఎన్ఎం రాధికా రాణి, ఆశా కార్యకర్త అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ అధికారులు తీరు మార్చుకోరా...?

ధనికులకు ఒక న్యాయం..పేదలకు ఒక న్యాయమా.. పారిశుద్ధ్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాట మాడటమా బాధితుడికి న్యాయం జరిగేంత వరకు సిపిఐ అండ సిపిఐ నేత సురేష్ బాబు ఉద్ఘాటన

విశాలాంధ్ర-కందుకూరు : పేదల సమస్యలను పరిష్కరించడంలో మున్సిపల్ అధికారులు ఎందుకు వెనుకడుగు వేస్తున్నారో అర్థం కాని ప్రశ్నగా మిగులుతుందని ఎప్పటికీ వారి తీరు మారదా అంటూ సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు మండ పడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని కాళిదాసు వారి వీధి లో ఉన్న ఒక అగ్ర నాయకుడు సామాన్యుడిని స్థలం విషయంలో ఇబ్బంది పెడుతున్నారని మా దృష్టికి రావడం జరిగిందని తెలిపారు. చల్లా మురలీకృష్ణ యాదవ్ అనే వ్యక్తికి తాతల నుండి సంక్రమించిన ఆస్తి ఉందని దానిని వారి కుటుంబ పరిస్థితుల నిమిత్తం పలువురికి విక్రయించగా మిగిలిన స్థలంలో ఇల్లు నిర్మించుకుందామని అనుకున్న సందర్భంలో అతని స్థలం వెనక ఉన్న ఒక అగ్ర నాయకుడు అడ్డుకొని తన స్థలాన్ని ఆక్రమించుకోవడంతో పాటు మున్సిపల్ అధికారుల చేత తనను ఇబ్బందులు పెడుతున్నారని మురళీకృష్ణ చెప్పడం జరుగుతుందని ఆయన తెలిపారు. జరుగుతున్న పరిణామాలపై మున్సిపల్ అధికారులు పరిశీలించి బాధితునికి న్యాయం చేయకుండా మౌనం వహిస్తూ రోజులు గడపటం వెనక మర్మమేమిటి అని ఆయన ప్రశ్నించారు. బాధితుడు స్థానిక అధికారులతో పాటు జిల్లా అధికారులకు, రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయానికి సైతం అర్జీలను అందించడం జరిగిందని అయినా అతనికి న్యాయం జరగకపోవడం సరికాదని ఆయన అన్నారు. ధనికులకు ఒకలా.. సామాన్యులకు ఒకలా అధికారులు ప్రవర్తించడం సరికాదని ఆయన అన్నారు. మున్సిపల్ అధికారులు వారి తీరు మార్చుకొని సామాన్యుడికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఉద్యమ బాట చేపట్టి బాధితుడికి న్యాయం జరిగేంతవరకు సిపిఐ అండగా నిలుస్తుందని ఆయన తెలిపారు. ప్రస్తుత పరిస్థితులలో పారిశుధ్యం సక్రమంగా లేకపోతే దోమలు చేరి డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలమయ్యే పరిస్థితులు ఉన్నాయని, గృహాల మధ్య ఒక నాయకుడు తన ఇంటి నుండి మురికి నీరు రోడ్డుపైకి ప్రవహించేలా చేస్తూ దోమలకు నిలయాలుగా రోడ్డుపై మురికిని చేరుస్తూ అక్కడ నివసించే ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని, మున్సిపల్ అధికారులకు తెలిపినా వాటిని అరికట్టాల్సిన అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు. ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు నిర్మించుకొని మురికి నీరు రోడ్డుపై రాకుండా ఉండాలని స్వచ్ఛభారత్ పేరుతో ప్రభుత్వం నిధులను కేటాయిస్తుందని అయినా చల్లా మురలీకృష్ణ పై కక్షపూరితంగా ఆ అగ్ర నాయకుడు ప్రవర్తిస్తూ రోడ్డుపైకి మురికి నీరును వదలి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటం సరికాదని ఆయన అన్నారు. మున్సిపల్ అధికారులు అతనిపై చర్యలు తీసుకొని అక్కడి ప్రజలకు ఎటువంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా వారి ప్రాణాలను కాపాడాలని ఆయన కోరారు.

గ్రంథాలయంలో చిత్రలేఖన పోటీలు

విశాలాంధ్ర - పొదలకూరు : పొదలకూరు శాఖ గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాల వారోత్సవాల్లో భాగంగా మంగళవారం చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. స్థానిక ఎంపీపీ పాఠశాల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. విజేతలకు ఈ నెల 20వ తేదీన జరిగే ముగింపు సమావేశంలో బహుమతులను అందచేస్తామని లైబ్రేరియన్ కల్పన తెలిపారు.

క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ పై శిక్షణా తరగతులు

విశాలాంధ్ర-కలువాయి : కలువాయి మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు, యం ఆర్ సి, గ్రీన్ అంబాసిడర్లు, గ్రీన్ గార్డులుకు,క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ ఒక్కరోజు శిక్షణలో భాగంగా మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏ శైలజ, డిప్యూటీ ఎంపీడీవో సిహెచ్ వరప్రసాద్ రెడ్డి, సీనియర్ సహాయకులు మల్లి శెట్టి రమేష్ బాబు, జూనియర్ సహాయకులు, కె.వి శ్రీని వాసులు, సర్పంచులు, ఉప సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మండల సభను బహిష్కరించిన ఎంపీటీసీలు

విశాలాంధ్ర-కావలి : రాష్ట్ర ప్రభుత్వ విధానాలు నిరశిస్తు కావలి ఎంపీటీసీలు మండల పరిషత్ సమావేశాన్ని బహిష్కరించారు. రైతులకు సరైన సమయంలో యూరియాకి సంబంధించిన కార్డులు రైతు భరోసా కేంద్రాల ద్వారా అందరికీ అందుబాటులోకి సరైన సమయంలో తేవక పోవడం తప్పుబట్టారు. మండల గ్రాంటు ఒక్క రూపాయి నిధులు కూడా ఎంపీటీసీ సభ్యులకు అభివృద్ధి పనుల కొరకు మంజూరు చేయక పోవడం తదితర కారణాల దృష్ట్యా సమావేశాన్ని బహిష్కరించారు.కావలి మండల ఎంపీటీసీ సభ్యులు స్థానిక వైసీపి కార్యాలయంలో జడ్పీటీసీ జంపానీ రాఘవులు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని బహిష్కరించారు.

త్వరలో ఉచిత మెడికల్ క్యాంపు

విశాలాంధ్ర-ఆత్మకూరు : ఆత్మకూర్ వెంకటేశ్వర హాస్పటల్ వింజం దొరసా నమ్మ మెమోరియల్ ట్రస్ట్ అధినేత జాగర్లమూడి ప్రణీత్ చౌదరి ఉచిత మెడికల్ క్యాంప్ పాంప్లెట్ లాంచింగ్ చేయడం జరిగింది.వెంకటేశ్వర ప్రజా వైద్యశాల,డాక్టర్ వింజం దొరసా నమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలో నిర్వహించనున్న ఉచిత మెడికల్ క్యాంప్ వివరాలను డాక్టర్ జాగర్లమూడి ప్రణీత్ చౌదరి ఆవిష్కరించారు.డాక్టర్ ప్రణీత్ చౌదరి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ఈ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నాము అని వైద్య పరీక్షలు, సలహాలు, అవసరమైన మందులు పూర్తిగా ఉచితంగా అందించబడతాయని అయన తెలిపారు.నియోజకవర్గ పేద ప్రజల కోసం నిరంతరం సేవలు అందిస్తున్న ప్రణీత్ ఆ సేవలో భాగంగా ప్రతి నెల ఆరు మండలాల్లో ఏదో ఒక గ్రామంలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు.క్యాంప్‌కు సంబంధించిన తేదీలు, గ్రామ వివరాలు త్వరలో ప్రకటించబడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు డాక్టర్ వెంకట సందీప్,డాక్టర్ కుమార్,తోడేటి అశోక్ మరియు హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

నెకునాంపేట జిల్లా పరిషత్ హైస్కూల్లో రక్త నమూన నిర్ధారణ పరీక్షలు

విశాలాంధ్ర-కొండాపురం :మండలం లోని నెకునాంపేట జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం లైఫ్ లైన్ ఫౌండేషన్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్తంగా కొండాపురం మండల రెడ్ క్రాస్ కన్వీనర్ తాటికొండ నవీన్ ఆధ్వర్యంలో 6 నుండి 10 తరగతుల విద్యార్థులకు "రక్త నమూనా నిర్ధారణ పరీక్షలు" నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు వెంకట రమణ మాట్లాడుతు ప్రతి వ్యక్తి తన రక్తవర్గం తెలుసుకొని ఉండటం తమ కనీస బాధ్యతన్నారు. 100 మంది విద్యార్థులకు రక్త నమూనా పరీక్షలు నిర్వహించి రక్తం యొక్క గ్రూపు నిర్ధారణ చేశారు. ఈ కార్యక్రమంలో సాయిపేట క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు ఐ. రామమోహన్ రావు, కొండాపురం జడ్పీ హై స్కూల్ క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు వి. రాధాకృష్ణ రెడ్ క్రాస్ ప్రతినిధులు పద్మ,వెంకటేష్ నేకునాంపేట హైస్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బిఏ,బి కాం స్పాట్ అడ్మిషన్లు-ప్రిన్స్‌పాల్



విశాలాంధ్ర - రాపూరు : రాపూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రాపూరు, నందు ప్రథమ సంవత్సరం బి.ఎ, బీ.కాం కంప్యూటర్ అప్లికేషన్స్, కోర్సుల నందు స్పాట్ అడ్మిషన్లు జరుగుచున్నవి. ఇంజనీరింగ్ కాలేజీ లలో సీటు రానటువంటి వాళ్ళు, నీట్ పరీక్షలలో విజయం సాధించలేని వారు, ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై ఖాళీగా ఉన్నవారు ఈ అవకాశాన్ని ఈనెల 20వ తేదీ లోపుఉపయోగిం చుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హనుమంతయ్య తెలియ జేశారు. స్పాట్ అడ్మిషన్ల. కొరకై వచ్చే విద్యార్థిని విద్యార్థులు తప్పనిసరిగా తమ వెంట ఇంటర్మీడియట్ మార్క్స్ మెమో, క్యాస్ట్ సర్టిఫికె ట్, ఆధార్ సర్టిఫికెట్, బదలి సర్టిఫికేట్ తీసుకొని రావలసినదిగా విజ్ఞప్తి చేశారు. ఈ అవకాశాన్ని స్థానిక విద్యార్థినీ విద్యార్థులు ఉపయోగించుకోవాలని ప్రతి ఒక్కరిని కోరారు. కాలేజీ పని వేళలు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల లోపు ఎప్పుడైనా అడ్మిన్ల కొరకై రావచ్చునని ప్రిన్స్ పాల్ హనుమంతయ్య తెలిపారు.